కరీమాబాద్: ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్ సత్య శారదాదేవి, అధికారులు

చెన్నారావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఖానాపురంలో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి
- మత్తుకు బానిసై అందమైన జీవితాలను నాశనం చేసుకోవద్దు
- కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

కరీమాబాద్/కాశీబుగ్గ, జూన్ 26: మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సత్య శారదాదేవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మామునూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలన్నారు. వాటి వల్ల ఎన్నో జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మాదకద్రవ్యాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. తర్వాత మామునూరులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకులంలో 'సాక్ష్యం స్పష్టంగా ఉంది.. నివారణ పెట్టుబడి' అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీ రవీందర్, జిల్లా సంక్షేమశాఖ అధికారి హైమావతి, మామునూరు ఏసీపీ తిరుపతిరావు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు. పోచమ్మమైదాన్ నుంచి మండిబజార్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇంతేజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్ వారి చేతుల్లోనే ఉందన్నారు. ఎస్సై వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: ర్యాలీ తీస్తున్న పోలీసులు, విద్యార్థులు

యువత వ్యసనాలకు బానిస కావొద్దు

చెన్నారావుపేట: యువత వ్యసనాలకు బానిస కావొద్దని చెన్నారావుపేట వైద్యాధికారి సరోజ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల తమ జీవితాలు నాశనం కావడంతోపాటు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ర్యాలీ..

ఖానాపురం/గీసుగొండ: యువత మత్తు పదార్థాల బారిన పడొద్దని మండల వైద్యాధికారి జ్యోతి కోరారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నేటి యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వినియోగాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత, హెల్త్ సూపర్‌వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, రాంప్రసాద్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు సునీత, ప్రతిభ, భార్గవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, గీసుగొండ పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి అర్చన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

జిల్లావ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు

నర్సంపేట/కాశీబుగ్గ/నెక్కొండ, జూన్ 27: నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ డిమాండ్ చేశారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలను పరిష్కరించడం లేదని ఆయన విమర్శించారు. ధరల నియంత్రణలో బీజేపీ విఫలమైందన్నారు. పెట్రో ధరల పెరుగుదల వల్ల ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, పాలక కవిత, యాకూబ్, ఇల్లందుల సాంబయ్య, గడ్డం నాగరాజు, పిట్టల సతీశ్, వడ్లకొండ స్వామి, మమత, శైలజ, మంజుల, సోములు, అశోక్ పాల్గొన్నారు. అలాగే, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ పోచమ్మమైదాన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ దేశంలో పేద, మధ్య తరగతి ప్రజలకు నిత్యావసర సరుకుల ధరలు అందని ద్రాక్షలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాశీం, పరికరాల రమేశ్, జన్ను రవి, తాళ్లపెల్లి రహేళ, బచ్చల స్వప్న, కోయడ మనోహర్, బీ స్వామి, రాజేశ్, విక్టోరియా, రేణుక, నజీమా, వసంతలక్ష్మి, బుస్స రవీందర్, మేడిద అశోక్ పాల్గొన్నారు. నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నెక్కొండలోని అంబేద్కర్ కూడలిలో సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దేవపాల, మైదం యాకయ్య, సాంబయ్య, సింగం వెంకటలక్ష్మి, నీరటి రజిత, చెలకపల్లి శ్రీనివాస్, వీరయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

నర్సంపేట: నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

నెక్కొండలో ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

'బొగ్గు గనుల వేలం అన్యాయం'

గీసుగొండ: బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ మండలకేంద్రంలో సీపీఐ జిల్లా నాయకుడు శంకరయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యులపై మోయలేని భారం వేస్తున్నాయని విమర్శించారు. బొగ్గు గనుల వేలానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బొగ్గు గనుల వేలాన్ని ఆపకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకళ, మొగిలి, లత, పద్మ, సుజాత, శోభ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

గీసుగొండ, జూన్ 26: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ధర్మారంలోని బీజేపీ ఆఫీస్‌లో బుధవారం రవికుమార్ మొక్కలు నాటారు. నాయకులు హరిశంకర్, క్రాంతికుమార్, అశ్విన్ కుమార్, ఆరె కుమార్, శివప్రసాద్, శ్రీనివాస్, రాజేశ్ పాల్గొన్నారు.

రూ. 40 కోట్లతో అభివృద్ధి : దొంతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట, జూన్ 26: నర్సంపేట పట్టణంలో రూ.40కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నర్సంపేటలో విలేకరులతో మాట్లాడారు. నర్సంపేటలో శాశ్వత తాగునీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. అశోక్‌నగర్ సమీపంలోని డీఫ్లోరైడ్ ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామన్నారు. వచ్చే జనవరి నాటికి పనులు పూర్తవుతాయన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందించేందుకు రూ. 7.50కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో టెండర్లు పిలిచారన్నారు. ద్వారకపేట రావి చెట్టు వద్ద నుంచి పట్టణంలోని నేతాజీ, నెహ్రూ విగ్రహాల వరకు రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. వరంగల్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి మార్కెట్ మీదుగా మహబూబాబాద్ రోడ్డు వరకు రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. మాదన్నపేట రోడ్డు విస్తరించి, నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి వరకు రహదారి పనులు చేస్తామన్నారు. మరో రూ.20 కోట్ల పనులకు డీపీఆర్ మంజూరు కోసం పంపించినట్లు వివరించారు.

'మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకోవాలి'

మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

సంగెం, జూన్ 26: మహిళా శక్తి పథకాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. మండలకేంద్రంలోని శాంతి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం మహిళా శక్తి పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ అన్నారు. అర్హత కలిగిన మహిళలను గుర్తించేందుకు అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రూ.2లక్షల వరకు ప్రమాద బీమా కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం ఎంపీటీసీ మల్లయ్య, యూబీఐ మేనేజర్ అనిల్, ఏపీఎం కిషన్, సమాఖ్య ప్రతినిధులు రాజమణి, రేణుక, సీసీలు సురేశ్, రాజయ్య, స్వరూప, కృష్ణమూర్తి, సంపత్ పాల్గొన్నారు. అలాగే, మొండ్రాయి జడ్పీహెచ్‌ఎస్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆమె పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908

NTW-000

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908

NTW-000

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-318953

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'సర్కారు బడుల్లో సౌకర్యాలు కల్పించాలి'

నర్సంపేట, జూన్ 26: ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. సంఘం కార్యకర్తలు, నాయకులు ముందస్తుగా స్కూళ్లకు వెళ్లి బంద్ పాటించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో వసతులు కల్పించాలని కోరారు. పుస్తకాలు, యూనిఫాం సరఫరా చేయాలని, టీచర్ల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నెక్కొండ, జనవరి 26: అలంకానిపేటకు చెందిన జనసేన కార్యకర్త కొమ్ము రంజిత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు శివకోటియాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10వేల ఆర్థిక సాయం, 50కిలోల బియ్యాన్ని అందించారు. మృతుడు జనసేన క్రియాశీలక కార్యకర్త కావడంతో అతడి కుటుంబానికి పవన్‌కల్యాణ్ ప్రవేశపెట్టిన ప్రమాదబీమా పథకం కింద రూ. 5లక్షలు అందుతాయని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

నర్సంపేటరూరల్, జూన్ 26: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన ఆకులతండాలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు కన్నెబోయిన సుధాకర్ ఆవు బుధవారం ఉదయం మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లింది. ఈ క్రమంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న ఎర్త్ వైర్ ఆవు కాలికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రూ. 80 వేల నష్టం జరిగినట్లు సుధాకర్ తెలిపారు. విద్యుత్, పశువైద్య సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు

సీఎం ముఖ్య సలహాదారుడిని కలిసిన కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు

నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న రవీందర్‌రెడ్డి

కాశీబుగ్గ, జూన్ 26: సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని బుధవారం తెలంగాణ కాటన్ అండ్ జిన్నింగ్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పత్తి రైతులు, కాటన్, జిన్నింగ్ వ్యాపారుల సమస్యలను వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. అందుకు నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేశ్ ఉన్నారు.

గెస్ట్‌హౌస్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

ఎల్‌బీనగర్‌లో గెస్ట్‌హౌస్ సీజ్

కాశీబుగ్గ,జూన్ 26: వరంగల్ 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లోని టెలికాం కాలనీలో జీడబ్ల్యూఎంసీ నుంచి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఏఎస్ గెస్ట్‌హౌస్‌ను బుధవారం అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేశ్ మాట్లాడుతూ అనధికారికంగా అతిథి గృహాన్ని నిర్వహించడమే కాకుండా కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారనే ఫిర్యాదుతో కమిషనర్ ఆదేశాల మేరకు సీజ్ చేశామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధరమ్‌సింగ్, జవాన్లు సాంబరాజు రాజు, సుంచు రాజు, వినయ్, కొమ్ము దాసు పాల్గొన్నారు.

గవిచర్లలో పంటలను పరిశీలిస్తున్న ఉషాదయాళ్

భూముల్లో జీలుగ విత్తనాలు విత్తుకోవాలి

సంగెం, జూన్ 26: వరి సాగు చేసే ముందు రైతులు పచ్చిరొట్ట పైరుగా పెసర, జీలుగ విత్తనాలు విత్తుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ అన్నారు. గవిచర్ల, కాపులకనపర్తి, తీగరాజుపల్లిలో బుధవారం ఆమె పంటల నమోదును తనిఖీ చేశారు. ప్రస్తుతం దీర్ఘకాలిక వరి రకాలకు నారు పోసుకునే సమయం దాటిపోయిందన్నారు. స్వల్పకాలిక రకాలను ఎంచుకోవాలని సూచించారు. వరి సాగుపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్సల్టెంట్ పి.సారంగం, ఏఈవో సాగర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ఖానాపురం, జూన్ 26: ధర్మారావుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు శోభారాణి 17 మంది విద్యార్థులకు సరిపడా రూ. 3 వేల విలువైన నోట్‌బుక్స్‌ను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ దాతలు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఆమెను హెచ్‌ఎం రమాదేవి, సీఆర్‌పీ రమేశ్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రకృతి వైపరీత్యాలపై రైతులు జాగ్రత్తగా ఉండాలి

ఏడీఏ నగేశ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సంజీవరెడ్డి

మాట్లాడుతున్న ఏడీఏ నగేశ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సంజీవరెడ్డి

నర్సంపేట, జూన్ 26: ప్రకృతి వైపరీత్యాలపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సంపేట ఏడీఏ నగేశ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ సంజీవరెడ్డి సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం నర్సంపేటలోని రైతు వేదికలో ఎన్‌డీఆర్‌ఎఫ్, వ్యవసాయ శాఖ, ఫైర్ అధికారులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి, మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. దీనివల్ల ప్రాణ, ఆస్తి నష్టం, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. పిడుగులు పడినప్పుడు రైతులు చెట్లు, ఎత్తైన ప్రదేశాల్లో ఉండొద్దన్నారు. వర్షాకాలంతో వాగులు, వరదలు దాటే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విపత్తులు సంభవించినప్పుడు ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు ప్రయోగాత్మకంగా వివరించారు.

ఘనంగా బోనాల వేడుకలు

ఎల్లమ్మతల్లి బోనాలతో వస్తున్న మున్నూరుకాపులు

వర్ధన్నపేట/నర్సంపేటరూరల్, జూన్ 26: వర్ధన్నపేట, నర్సంపేట మండలాల్లో బుధవారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇల్లందలో ముదిరాజ్ కు లస్తులు పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించారు. పెద్ద చెరువు కట్టపై ఉన్న కట్టమైసమ్మ, పెద్దమ్మతల్లి, రేణుకాఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలోని ముదిరాజ్‌లు, మత్స్యకారుల కుటుంబాలు సామూహిక వనభోజనాలకు తరలివెళ్లారు. అలాగే, గురిజాలలో ఎల్లమ్మతల్లికి మున్నూరుకాపు కుల సంఘం ఆధ్వర్యంలో బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ఊరి చివరన ఉన్న ఎల్లమ్మతల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం అందించారు. కార్యక్రమంలో కుల పెద్దలు మెట్టు రమేశ్, బండారి రమేశ్, బండారి మల్లయ్య, గజ్జి రాజు, రమేశ్, వెంకన్న, సాంబయ్య పాల్గొన్నారు.

'అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి'

నర్సంపేట రూరల్, జూన్ 26: అనుమతి లేని ప్రైవేటు పాఠశాలలపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ డివిజన్ సహాయ కార్యదర్శి కొమ్ము రవి, యూఎస్‌ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిద్దు కోరారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఎమ్మార్పీ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ భరత్‌కు అందించారు.

కారు డ్రైవర్‌పై దాడి

కరీమాబాద్, జూన్ 26: హారన్ కొట్టినందుకు కారు డ్రైవర్‌పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటన శంభునిపేట ప్రాంతంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. శంభునిపేట జంక్షన్ నుంచి వెళ్తున్న కారుకు బైక్ అడ్డుగా వచ్చింది. దీంతో డ్రైవర్ హారన్ కొట్టాడు. వెంటనే ద్విచక్ర వాహనదారుడు, అతడి అనుచరులు వచ్చి ఎందుకు హారన్ కొట్టావని కారు డ్రైవర్‌పై దాడి చేశారు. ఈ మేరకు బాధితుడు మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేయగా, బుధవారం విచారణ చేపట్టారు.

పత్తాలేని ప్రధాన రహదారి పనులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- దుమ్మూ ధూళితో అవస్థలు

ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద కంకర తేలి ఉన్న రోడ్డు

ఎస్ఆర్ఆర్‌తోట వద్ద బురదమయంగా మారిన రోడ్డు

కరీమాబాద్, జూన్ 26: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వరంగల్ నగరాభివృద్ధి కుంటుపడిందని ప్రజలు విమర్శిస్తున్నారు. కొంతకాలంగా అభివృద్ధి పనుల జాడే కనిపించడం లేదని పేర్కొంటున్నారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో చేపట్టిన స్మార్ట్ రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డును తవ్వి వదిలేయడంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని అనేక కాలనీలకు ఇదే ప్రధాన రహదారి. ఇక్కడ నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కంకర తేలిన రోడ్లపై నుంచి ఉదయం పనులకు, పాఠశాలలకు వెళ్లాలంటే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అలాగే, ఇండ్లలోకి దుమ్మూ ధూళి చేరుతుండడంతో రోగాలబారిన పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయించాల్సిన అధికారులు మచ్చుకైనా కానరావడం లేదు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి
- పలు యూనియన్ల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న యూనియన్ల ప్రతినిధులు

ఖిలావరంగల్, జూన్ 26: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు నూతన పీఆర్సీలో కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్న మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లో పని చేస్తున్న మహిళా కార్మికులకు రెండు చీరెలు, పురుషులకు రెండు జతల దుస్తులు, వస్తువులు ఏటా అందజేయాలన్నారు. ప్రమాదాల బారిన పడి నాలుగు నెలల్లో నలుగురు కార్మికులు చనిపోయారని, వారి కుటుంబాలకు కార్పొరేషన్ నుంచి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. జీపీ సిబ్బందికి ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. రూ.5లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని కార్మికులకు అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. నాయకులు చాగంటి వెంకటయ్య, మాధవి, రామస్వామి, ఉప్పలయ్య, అశోక్, జీవన్, చారి, శ్రీధర్ పాల్గొన్నారు.

యోగా గురువుకు కలెక్టర్ అభినందనలు

శ్రీనివాస్‌ను అభినందిస్తున్న కలెక్టర్

వర్ధన్నపేట, జూన్ 26: ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్‌ను బుధవారం వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవి అభినందించారు. ఇల్లందకు చెందిన శ్రీనివాస్ యోగాపై విస్తృత ప్రచారం చేయడంతోపాటు వందలాది మందికి యోగాలో శిక్షణ ఇస్తున్నారు. శ్రీనివాస్ సేవలను గుర్తించి వరల్డ్ రికార్డు యూనియన్ సంస్థ ప్రతినిధులు బుధవారం సర్టిఫికెట్‌ను కలెక్టరేట్‌లో అందజేశారు. శ్రీనివాస్‌కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'అప్రకటిత ఎమర్జన్సీని అమలు చేస్తున్న మోదీ'

కరీమాబాద్, జూన్ 26: దేశంలో మోదీ సర్కారు అప్రకటిత ఎమర్జన్సీని అమలు చేస్తున్నదని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం 39వ డివిజన్ విద్యానగర్‌లో న్యూ డెమోక్రసీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

శ్రవణ్‌శాస్త్రి సేవలు ప్రశంసనీయం

నెక్కొండ, జూన్ 26: ఆధ్యాత్మిక, వేద జ్యోతిష్య రంగాల్లో నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రవణ్‌శాస్త్రి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గౌతమి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ కల్పన అన్నారు. ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత శ్రవణ్‌శాస్త్రి అభినందన సభను బుధవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్‌శాస్త్రిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్‌రెడ్డి, అజయ్‌కుమార్, సుజిత్, శిరీష పాల్గొన్నారు.

'అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలి'

కరీమాబాద్, జూన్ 26: అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని ఎస్ఆర్ఆర్‌తోటలో ఇటీవల చేసిన అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్, వరంగల్ మహానగరపాలక సంస్థ కమిషనర్‌కు బుధవారం స్థానికులు ఫిర్యాదు చేశారు. జనావాసాల మధ్య సుమారు రెండెకరాల పైచిలుకు భూమిలో ఉన్న ఓ మిల్లును కొనుగోలు చేసి అనుమతి లేకుండా ప్లాట్లు చేసి అమ్మకాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఆ వెంచర్‌లో రిజిస్ట్రేషన్లు చేయొద్దని ఖిలావరంగల్ సబ్ రిజిస్ట్రార్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్‌లో 60 ఫీట్ల రోడ్డు ఉండగా, కేవలం 30 ఫీట్ల రహదారిని చూపి అమ్మకాలు చేస్తున్నారని, దీనివల్ల కొనుగోలుదారులు నష్టపోతారని ఫిర్యాదులో తెలియజేశారు.

రైలు ఢీకొని గొర్రెలకాపరి మృతి

కిష్టయ్య(ఫైల్)

సంగెం, జూన్ 26: రైలు ఢీకొని గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఎల్గూర్‌రంగంపేట గ్రామానికి చెందిన బోనాల కిష్టయ్య(48) గొర్రెలకాపరిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం గొర్రె పిల్లలకు మేత కోసం ఎల్గూర్‌రంగంపేట రైల్వేగేట్ సమీపంలో ట్రాక్ దాటుతుండగా అతడికి చెవులు వినపడకపోవడంతో రైలు ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి భార్య రెండేళ్ల క్రితం మృతి చెందింది. అతడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కిష్టయ్య మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

దుకాణంలో అగ్నిప్రమాదం

కాశీబుగ్గ, జూన్ 26: వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లోని ఓ కిరాణా షాపులో బుధవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పాలకుర్తి శోభ లక్ష్మి కిరాణం షాపు నిర్వహిస్తున్నది. మంగళవారం రాత్రి షాపును మూసివేసి ఇంట్లో నిద్రించారు. ఈ క్రమంలో షాపులో నుంచి మంటలు రావడంతో బాటసారులు కేకలు వేశారు. వెంటనే శోభ కుటుంబ సభ్యులు మేల్కొనేలోగా షాపు పూర్తిగా దగ్ధమైంది. షాపులో రూ. 50 వేల నగదుతోపాటు సుమారు రూ. 4.50 లక్షల విలువైన వస్తు సామగ్రి కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.

'ప్రభుత్వ భూమిని కాపాడాలి'

గీసుగొండ, జూన్ 26: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట రెవెన్యూ శివారులోని 107 సర్వే నంబర్‌లో 12.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుండె బద్రి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకొని విక్రయిస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

నేడు నీటి సరఫరా ఉండని ప్రాంతాలు

కాశీబుగ్గ, జూన్ 26: ఫిల్టర్ బెడ్ పరిధిలో మరమ్మతుల వల్ల పలు ప్రాంతాలకు గురువారం నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ శ్రీనివాస్‌రావు తెలిపారు. దేశాయిపేట, కొత్తవాడ, ఆటోనగర్, పోచమ్మ మైదాన్, ఎల్‌బీనగర్, కాశీబుగ్గ, కంటి, ఎంజీఎం ఏరియాలు, కేఎంసీ, మట్టెవాడ, వరంగల్‌చౌరస్తా, బట్టలబజార్, సంతోషిమాతకాలనీ, హంటర్‌రోడ్డు, చార్‌బౌళి, గోవిందరాజులగుట్ట, క్రిస్టియన్, లేబర్‌కాలనీలు, ఎస్ఆర్‌టీ, ఎనుమాముల, ఆరెపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తినగర్, పైడిపల్లి, మొగిలిచర్ల, ధర్మారంలో నీటి సరఫరా ఉండదన్నారు. కాగా, మేయర్ సుధారాణి పలు ప్రాంతాలను సందర్శించారు.